
TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం
ఇది విశ్వసనీయత, విధేయత మరియు
సమగ్రతను పెంచుతుంది.



ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 30 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . బుధవారం 17 డిసెంబర్ 2025 వెల 4:00

## ఉచిత బస్సు ప్రయాణం.. ఆర్టీసీకి డబుల్ బెనిఫిట్!



**భద్రాచలం, డిసెంబర్ 16 (నిజాయితి) :**
తెలంగాణ ఆర్టీసీ ఆదాయపరంగా పురోగతిని సాధిస్తుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఆర్టీసీకి ఆదాయం పెరుగుతుందని తెలంగాణా ఆర్టీసీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం వారి ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా ఆర్టీసీకి ప్రయాణికుల సంఖ్యను గణనీయంగా పెంచిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.
ప్రతీరోజూ పదివేల బస్సులు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు దాదాపు పదివేల బస్సులు నడుస్తున్నాయని, సుమారు 60లక్షల మంది ప్రయాణికులను ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలిస్తున్నామని ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి తెలిపారు. వీరిలో దాదాపు 45 లక్షల మంది మహిళలే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతున్న నాటి నుంచి 250 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా బస్సులో ప్రయాణం చేసినట్టు నాగిరెడ్డి వెల్లడించారు.
ఉచిత బస్సు ప్రయాణంతో 8,500 కోట్ల రూపాయల ప్రయాణ ఖర్చు ఆదా ఈ పథకం అమలుతో మహిళలు మొత్తం 8,500కోట్ల రూపాయల వరకు ప్రయాణ ఖర్చును ఆదా చేసుకున్నారని ఆయన తెలిపారు. నేడు భద్రాచలం ఆర్టీసీ డిపోను సందర్శించిన ఆర్టిసి ఎండి నాగిరెడ్డి అక్కడ మొక్కలు, నాటి పర్యావరణ పరిరక్షణకు ఆర్టీసీ చేస్తున్న కృషిని తెలిపారు. అనంతరం బస్సుల పరిస్థితిని పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన ఆర్టీసీ సేవలను మరింత మెరుగుపరచడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. హైదరాబాద్ నగరంలోనే కాదు, గ్రామీణ ప్రాంతాల్లోనూ ఎలక్ట్రిక్ బస్సులు గత రెండు సంవత్సరాలలో రెండువేల కొత్త బస్సులను కొనుగోలు చేస్తామని పేర్కొన్న ఆయన హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఇప్పటికే ఎనిమిది వందలకు పైగా ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాలలో హైదరాబాద్ నగరం అంతా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెడతామన్నారు. ఆపై గ్రామీణ ప్రాంతాలలో కూడా ఈ సేవలను విస్తరిస్తామని తెలిపారు.
ఆర్టీసీని బలోపేతం చేస్తున్న ఉచిత బస్సు పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన అన్నారు. ఆర్టిసిని ఆర్థికంగా మరింత బలోపేతం చేసే విధంగా ఈ పథకం ఉపయోగపడుతుందని నాగిరెడ్డి స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం నుండి ఇప్పటివరకు ఆర్టీసీ లాభాల బాటలో ఉందన్నారు.

## మూడవ, చివరి విడత ఎన్నికలకు పటిష్టమైన పోలీసు భద్రత

- పోలింగ్ నుంచి ఫలితాల వెల్లడి వరకు పోలీసుల కఠిన పర్యవేక్షణ
- ప్రశాంత ఎన్నికల కోసం రాత్రింబవళ్లు విధుల్లో పోలీసులు
- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,



**వనపర్తి డిసెంబర్ 16 (నిజాయితి) :**
గ్రామ పంచాయతీ చివరి ఘట్టం మూడవ విడత ఎన్నికలు జిల్లాలో పూర్తిగా ప్రశాంతంగా, నిర్భయంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు శాఖ అత్యంత పటిష్టమైన భద్రతా ప్రణాళికను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, తెలిపారు. .మొదటి, రెండవ విడతల ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగియడంలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రదర్శించిన క్రమశిక్షణ, అప్రమత్తత ప్రశంసనీయమని పేర్కొన్నారు. అదే స్థాయిలో మూడవ విడతలో పెబ్బేర్ పానగల్ వీపనగండ్ల చిన్నంబావి శ్రీరంగాపూర్ మండలాలలో మొత్తం 87 గ్రామపంచాయతీలకు గాను 06 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. మిగిత మొత్తం 81 గ్రామ పంచాయతీలకు 1300 మంది పోలీసు అధికారులు సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరు బాధ్యతతో విధులు నిర్వహించి ఎన్నికల విజయానికి తోడ్పడాలని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి కోరారు.

## హెచ్‌పివి టీకాతో సర్వైకల్ క్యాన్సర్ నివారణ

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్





**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 16 (నిజాయితి) :**
నాగర్‌కర్నూల్, డిసెంబర్ 16 (నిజాయితి) :
14 సంవత్సరాల బాలికలకు హెచ్ పి వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా ఇవ్వడం ద్వారా వారు గర్భాశయ ముఖ ద్వార (సర్వేకల్ )క్యాన్సర్ బారిన పడకుండా నివారించ వచ్చునని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ తెలిపారు. తేదీ 16/12/2025, మంగళవారం నాడు నాగర్కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో వైద్యాధికారులకు, ఎమ్ ఎల్ హెచ్ పి లకు, పర్యవేక్షణ సిబ్బందికి హెచ్.పీ.వి వ్యాక్సినేషన్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ గారు మాట్లాడుతూ మహిళలకు వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ క్యాన్సర్ రెండో స్థానం ఆక్రమిస్తుందని, కావున 14 సంవత్సరాల బాలికలకు హెచ్ పి వి టీకాకరణ చేయడం వల్ల మహిళలకు భవిష్యత్తులో సర్వైకల్ క్యాన్సర్ వల్ల కలిగే అస్వస్థతలను, మరణాలను తగ్గించాలని ప్రధాన లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 14 సంవత్సరాల గల అమ్మాయిలు సుమారుగా 9500 మంది ఉండొచ్చని ప్రాథమిక అంచనా. ఈ నెలలో 14 సంవత్సరాల పూర్తయిన అమ్మాయిల జాబితాను తయారుచేసి జనవరి నెలలో హెచ్ పి వి టీకా కరణ అమలు చేస్తామని తెలియజేశారు. కావున క్షేత్ర స్థాయి సిబ్బంది ముందస్తుగా అమ్మాయిలకు మరియు వారి తల్లి తండ్రులకు అవగాహన కలిగించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా ఆడ పిల్లల జననాలు తగ్గిన ప్రాంతాలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి, లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి అవగాహన కలిగించారు.
డిసెంబర్ 18వ తారీఖు నుండి 31 తారీకు వరకు నాగర్ కర్నూల్ జిల్లాలో క్షేత్రస్థాయి సిబ్బంది ఇంటింటికి వెళ్లి కొత్తగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించటానికి ముమ్మర సర్వే (ఎల్ సి డి సి ) చేయాలని తెలియజేశారు. కావున ఏ ఎన్ ఎమ్ లు, ఆశా కార్యకర్తలు మీ ఇంటికి వచ్చినప్పుడు సహకరించాలని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు డి ఎం హెచ్ ఓ గారు విజ్ఞప్తి చేశారు. తదనంతరం డబ్ల్యూ.హెచ్.ఓ కన్సల్టెంట్ డాక్టర్ మహేష్ మాట్లాడుతూ క్షయ వ్యాధి సోకే అనుమానితులందరికీ అనగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు, మద్యపానం %డ%ధూమపానం చేసే వారికి, గతంలో క్షయ వ్యాధి చికిత్స తీసుకున్నవారు, ప్రస్తుతం క్షయవ్యాధి గ్రస్తుల కుటుంబ సభ్యులకు ఎక్స్ రే పరీక్షలు, కళ్ళే పరీక్షలు నిర్వహించాలని, దీని ద్వారా క్షయ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి వెంటనే చికిత్స అందించడం వల్ల, క్షయ వ్యాధి వ్యాధిని అరికట్ట గలమని
వైద్యాధికారులకు మరియు ఇతర పర్యవేక్షణ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక సహాయకారంతో భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామాలలో నిర్వహిస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకుని నాగర్ కర్నూల్ జిల్లా నుండి క్షయ వ్యాధి తరిమి వేయడంలో సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ భరత్ రెడ్డి, డాక్టర్ భీమా నాయక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ రఫీక్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ కృష్ణమోహన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ లు డాక్టర్ మహేష్, డాక్టర్ శ్రీఘన, భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర మేనేజర్ గోపి, జిల్లా మేనేజర్ సజ్జత్ అలీ, జిల్లా ఉపమాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారులు బాదం రాజేష్ , కొ్ట్ర నిరంజన్, ఎన్ డి వి చారి, విజయ్, డి వి ఎల్ ఎం కుమార్, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఎం ఎల్ హెచ్ పి లు, పర్యవేక్షణ సిబ్బంది, లెప్రసీ మరియు క్షయ వ్యాధి నోడల్ పర్సన్స్ పాల్గొన్నారు

## సోనియా, రాహుల్‌లకు భారీ ఊరట..! ఈడీకి ఢిల్లీ కోర్టు షాక్..!




**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (నిజాయితి) :**
కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఇవాళ భారీ ఊరట లభించింది. నేషనల్ హెరాల్డ్ కేసులో క్రిమినల్ కుట్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వీరిద్దరిపై ఈడీ ఇప్పటికే మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతోంది. అయితే ఈ కేసును విచారణకు స్వీకరించేందుకు ఢిల్లీ కోర్టు నో చెప్పేసింది. దీంతో నేషనల్ హెరాల్డ్ కేసులో మనీలాండరింగ్ జరిగిందంటూ వాదిస్తున్న ఈడీకి షాక్ తగిలినట్లయింది.
నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలపై ఈడీ ఇప్పటికే మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. దీనిపై విచారణ జరిపేందుకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. కాబట్టి మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన ఫిర్యాదుపై విచారణ కొనసాగించలేమనిప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే తెలిపారు.

## అచ్చంపేట సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 16 (నిజాయితి) :**
నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ బుధవారం అచ్చంపేట సబ్ డివిజన్ పరిధిలోని సిద్దాపూర్, ఉప్పునుంతల పోలీస్ స్టేషన్లను సందర్శించారు.
పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో పంచాయతీ ఎలక్షన్స్ సరళిని పోలీస్ ఆఫీసర్స్ కి అడిగి తెలుసుకొని పలు సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. అదేవిధంగా గ్రామ స్థాయిలో పనిచేస్తున్న విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ వారికి కేటాయించిన గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో నిరంతర నిఘ ఉంచాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.సందర్శన సమయంలో పోలీస్ స్టేషన్ పరిశుభ్రత రికార్డుల నిర్వహణ సిబ్బంది క్రమశిక్షణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ సిబ్బందిని ప్రశంసించారు ప్రజల భద్రత శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## బిఆర్ఎస్ కు పరీక్షా కాలం.. అడుగడుగునా వైఫల్యాల కాలం!

**హైదరాబాద్, డిసెంబర్ 16 (నిజాయితి) :**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన తరువాత బిఆర్ఎస్ పార్టీ ప్రజాక్షేత్రంలో పట్టు కోల్పోయిందా? 2025 సంవత్సరం బిఆర్ఎస్ పార్టీకి అత్యంత గడ్డు కాలంగా మిగిలిందా? 2025 సంవత్సరంలో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంగా ప్రజలలోకి వెళ్లడంలో సక్సెస్ కాలేక పోయిందా? బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పార్టీని దూకుడుగా ముందుకు తీసుకు వెళ్ళలేకపోయారా? అంటే అవును అన్న సమాధానమే వస్తుంది.

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓటమి**

చూసిన బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లపాటు అధికారంలో ఉన్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ. అటువంటి పార్టీ గత ఎన్నికలలో చావు దెబ్బతింది అయితే ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యల కోసం పోరాటం చేయాల్సిన పార్టీ 2025 సంవత్సరంలో అత్యంత కఠినమైన దశను ఎదుర్కొంది. 2025 లో వచ్చిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఘోర ఓటమిని చూసింది. రాజకీయంగా కొత్త పరిస్థితులకు అలవాటు పడవలసి వచ్చింది.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓటమి చూసిన బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లపాటు అధికారంలో ఉన్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ. అటువంటి పార్టీ గత ఎన్నికలలో చావు దెబ్బతింది అయితే ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యల కోసం పోరాటం చేయాల్సిన పార్టీ 2025 సంవత్సరంలో అత్యంత కఠినమైన దశను ఎదుర్కొంది. 2025 లో వచ్చిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఘోర ఓటమిని చూసింది. రాజకీయంగా కొత్త పరిస్థితులకు అలవాటు పడవలసి వచ్చింది.

**ఫాం హౌస్ కే పరిమితమైన కేసీఆర్**

2025లో జిల్లా, మండల స్థాయిలో కూడా పార్టీ యంత్రాంగం బలహీన పడింది అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల పైన పోరాటం చేయాల్సిన బీ ఆర్ ఎస్ ప్రజాక్షేత్రంలో ఎటువంటి ఉద్యమాలు చేపట్టలేక పోవడం బీ ఆర్ఎస్ పార్టీకి పెద్ద మైనస్ గా మారింది. ఇక కెసిఆర్ ప్రజాక్షేత్రంలోకి రాకుండా ఫాం హౌస్ కే పరిమితమై అజ్ఞాతంలో ఉండడం కూడా పార్టీకి తీరని నష్టం చేస్తుంది.

**పరీక్షా కాలం ఎదుర్కొన్న బీఆర్ఎస్..**

2026 ఎలా ఉంటుందో కేటీఆర్ గ్రౌండ్ లెవెల్లో పార్టీని బలోపేతం చేయలేకపోతున్నారు అన్న అభిప్రాయం 2025 సంవత్సరంలో వ్యక్తమైంది. రాజకీయంగా ఈ సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి పరీక్ష కాలంగా గడ్డు కాలంగా చెప్పవచ్చు. మరి రానున్న సంవత్సరంలోనైనా బీఆర్ఎస్ పార్టీ పుంజుకుంటుందా? ప్రతిపక్ష పార్టీగా, ప్రత్యామ్నాయ పార్టీగా ప్రజలకు కనిపిస్తుందా? అనేది భవిష్యత్తులో తేలనుంది.

